జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం | 23 | జూన్ | 2025 • పేజీలు : 5



## ప్రవేట్ స్కూల్లో మొదలైన
# నయా దందా...

**భద్రాచలం, జూన్ 22 , ప్రజాజ్యోతి :** స్కూళ్లు మొదలయ్యాయి అంటేనే పిల్లల తల్లిదండ్రుల గుండెలు దడదలలాడుతున్నాయి. మండుతున్న ఎండలు ఒకవైపు. మరొకవైపు పిల్లల ఫీజులు మొతతో సామాన్యుడు విలవిలాడుతున్నాడు. పేరు పొందిన పాఠశాలల్లో నర్సరీకే 20 వేలకు పైగా ఫీజులు వసూలు చేస్తుండగా ఇవి కాక నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్, స్కూల్ యూనిఫామ్ పేరిట మరో ఎనిమిది వేలు గుంజుతున్నారని వాపోతున్నారు. దీంతో సామాన్య విద్యార్థుల

మిగతా 2 లో...



## స్ఫూర్తినిచ్చిన "సండే బ్రిక్స్ ఛాలెంజ్"
# ఐక్యతతో విజయవంతం

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 22, ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రగతి మైదానంలో ఆదివారం నిర్వహించిన "సండే బ్రిక్స్ ఛాలెంజ్" విజయవంతంగా ముగిసింది ఈ కార్యక్రమంలో యువత, ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం విశేషంగా నిలిచింది.

**బ్రిక్స్ ఛాంపియన్ కొరకు పోటా పోటీగా ముందుకొచ్చిన యువత**

వారి ఉత్సాహంతో అందరినీ ఛాంపియన్స్ గా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ వారిని గుర్తించారు. ఈ సెషన్ ప్రారంభానికి ముందే — పోటీకి అవసరమైన మిషన్లు, మట్టి, ఇసుక, సిమెంట్, నీరు, నీడ, తాగునీటి ఏర్పాట్లతో సహా అన్ని ఏర్పాట్లు సమగ్రంగా పూర్తి పూర్తి చేశారు, పోటీలో పాల్గొనేవారికి అవీ సులభంగా అందేలా ప్రణాళిక బద్ధంగా తయారు చేశారు, విద్యాశాఖ ఆధ్వర్యంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ క్రమబద్ధంగా చేపట్టారు, ఫారమ్ నింపడం, సమూహాలుగా విభజించడం మొదలైన ప్రక్రియలు సజావుగా సాగాయి.ఆరుగురు చొప్పున గుంపులు ఏర్పడి, ఏడు మిషన్లపై

మిగతా 2 లో...







## మీ చిన్న సహాయం ...
# ఆమెకు నూరేళ్ళ జీవితం

- సింధు పాసి కలల జీవితానికి కాటు వేసిన కాన్సర్
- మాయదారి కాన్సర్ తో బాధ పడుతున్న గృహిణి
- భార్యను తిరిగి కాపాడు కునేందుకు పోరాడుతున్న భర్త
- అపన్న హస్తం కోసం ఎదు రుచూపులు
- ఆ దాంపత్య జీవితపు కథ చూస్తే చలించక మానరు ..

2 లో...

- పోలీసుల సూచనలు పాటించరా!
- ఉదయం 8 నుంచి రాత్రి 8గంటల వరకు భారీ వాహనాలకు అనుమతి లేదు
- 4 దిక్కుల సూచికల బోర్డులు ఏర్పాటు!
- ఇష్టానుసారంగా టౌన్ లోకి వస్తున్న వైనం?
- ద్విచక్ర వాహనాలు, ఆటోలు, పాదచారులకు ఇబ్బందులు
- డిజిల్ కోసం వచ్చే క్రమంలో ప్రమాదాలు జరిగే అవకాశం
- బొగ్గు లారీ రివర్స్ చేసే సమయంలో జనం భయ పడుతున్న వైనం?
- సింగరేణి అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే కారణమా?

## బొగ్గు టిప్పర్లతో జనం....
# భయం... భయం...



**ఇల్లందు, జూన్ 22, ప్రజాజ్యోతి:** ఇల్లందు పట్టణంలో బొగ్గు టిప్పర్ల సంచారం వల్ల జనం భయం.. భయంగా రోడ్లపైకి వచ్చే పరిస్థితి నెలకొంది. సాధారణంగా ఇల్లందు పట్టణంలో వివిధ అవసరాల నిమిత్తం ప్రజలు ద్విచక్ర వాహనాలు, ఆటోలు, నడుచుకుంటూ రోడ్లపైకి రావడం జరుగుతుంది. మరి ముఖ్యంగా వివిధ పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు సైకిల్, ఆటోలు, బస్సులలో వెళ్తుంటారు. ఈ విషయాలను పరిగణలోకి తీసుకున్న ఇల్లందు పోలీస్ శాఖ ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఎలాంటి

మిగతా 2 లో...

## ప్రవేట్ స్కూల్లో మొదలైన నయా దందా....

(మొదటి పేజీ తరువాయి...)

చదువు ప్రశ్నార్థకంగా మారింది. తాము పడిన కష్టం తమ పిల్లలు పడకూడదని నిరుద్యోగులు సైతం ప్రైవేటు స్కూల్ వైపు మొగ్గుచూపటం ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు వరంగా మారింది. వారి బలహీనతను అడ్డం పెట్టుకొని పాఠశాలల యాజమాన్యం అడ్డగోలు దోపిడీకి తెరలేపింది. ఫస్ట్ క్లాస్ చదువుతున్న విద్యార్థులకే టెక్స్ట్ బుక్స్ కు రూ. 6వేలు, నోట్ బుక్స్ కు 2 వేలు, టై, యూనిఫామ్ మరో రూ. 2వేలు వసూలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా లక్షల్లో పెట్టుబడి పెట్టి వ్యాపారం చేస్తున్న బుక్ షాప్ క్లాత్ షాప్ యజమానులు బేరాలు లేక లబోదిలో మంటున్నారు. ముందే డబ్బులు వేస్తే కానీ నోటు పుస్తకాలు రాని పరిస్థితి ఉంది. దీంతో లక్షల్లో హోల్సేల్ పుస్తకాలు యజమానులకు ముందే డబ్బులు కట్టి, తీసుకుని వచ్చిన డబ్బులకి వడ్డీలు కట్టలేక వారు ఇబ్బందులు పడుతున్నారని భద్రాచలానికి చెందిన ఓ బుక్ స్టాల్ యజమాని ప్రజాజ్యోతి కి తన ఆవేదనను వెల్లడించారు. అసలు ప్రవేట్ స్కూల్లో టెక్స్ట్ బుక్స్ నోట్ బుక్స్ అమ్మటానికి అనుమతులు ఉన్నాయా? అనుమతుల్లేకుండా విక్రయాలు ఎలా చేస్తున్నారు? దీనిపై ఉన్నతాధికారులు విచారణ చేసి ప్రవేటు స్కూళ్లలో పుస్తకాల, యూనిఫామ్ విక్రయాలను ఆపాల్సిందిగా బుక్ షాప్ యజమానులు, క్లాత్ షాప్ యజమానులు కోరుతున్నారు.

**బేరాలు లేవు:వెంకట సతీష్ (బుక్స్ స్టాల్ యజమాని)**

ప్రవేట్ స్కూల్లో టెస్ట్ పుస్తకాలు నోట్ పుస్తకాలు అమ్ముతుండడంతో పాఠశాలలు తెరిచి పది రోజులైనా కూడా బేరాలు లేకుండా ఖాళీగా ఉంటున్నాం. కరోణ కాలం నుంచి బుక్ షాప్ యజమానులకు ముందుగా సొమ్ము చెల్లిస్తేనే చెల్లించిన సొమ్ము వరకే నోటు పుస్తకాలు, టెస్టు పుస్తకాలు పంపుతున్నారు. లక్షలాది రూపాయల వడ్డీకి తీసుకుని వచ్చి ముందుగానే హోల్సేల్ వ్యాపారులకు చెల్లించి సరుకు పెట్టుకొని ఖాళీగా ఉంటున్నాం. ప్రైవేట్ స్కూళ్లలో నోటు పుస్తకాలు వ్యాపారాలు ఆపకపోతే కనీసం వడ్డీలు కూడా చెల్లించలేని పరిస్థితి ఎదురవుతుంది. ఉన్నతాధికారులు పుస్తకాల విక్రయాలపై చర్యలు తీసుకొని మా వ్యాపారుల సక్రమంగా సాగేలా చూడాలని కోరుతున్నాను.

## స్ఫూర్తినిచ్చిన "సండే బ్రిక్స్ ఛాలెంజ్" – ఐక్యతతో విజయవంతం

(మొదటి పేజీ తరువాయి...)

168 మంది యువతీ యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఒక్కో మిషన్ దగ్గర ఒక డిపిఎం/ ఉద్యోగిని ఇన్ చార్జ్ గా నియమించి వారిని మార్గ నిర్దేశనం చేస్తూ, సాంకేతిక సహకారం అందించారు. వారు తమ జట్లను ప్రోత్సహిస్తూ, మిశ్రమం తయారీ, బ్రిక్స్ రూపొందించడంలో సహకరించారు. ఇది ప్రతి బృందంలోని సభ్యుల్లో టీం వర్క్, ఐక్యత, ఉత్సాహాన్ని పెంచినట్లు అయింది, ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రతి మిషన్ వద్దకు వెళ్లి స్వయంగా పరిశీలిస్తూ — "ఎలా చేస్తున్నారు? ఇంకా మెరుగుగా ఎలా చేయాలో" సూచనలు ఇచ్చారు. ప్రాక్టికల్ గా కూడా పాల్గొని, యువతలో మరింత స్ఫూర్తిని నింపారు. దీనికి బెంగుళూరు నుంచి వచ్చిన సి ఎస్ ఈ బి నిపుణులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించారు.చివరగా పోటీ లో పాల్గొన్న వారందరినీ విజేతలుగా ప్రకటిస్తూ — టీ షర్ట్లు క్యాపులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అందజేశారు. ఇలాంటి వినూత్నమైన కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల పాల్గొన్న ప్రతి ఒక్కరు ఆనందాన్ని సంతృప్తిని వ్యక్తం చేశారు. కలెక్టర్ ఆధ్వర్యంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులూ వర్క్ షాప్ లో నైపుణ్యాలను ఆకళింపు చేసుకున్నారు రెండవ సెషన్ లో జిల్లాలోని ప్రభుత్వ శాఖల నుండి సుమారు 300 మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, మెప్మా బృందాలు, ఐకెపి సీసీలు, ఏపీఎంఎస్ సభ్యులు పాల్గొనగాబెంగళూరుకు చెందిన సాంకేతిక నిపుణుడు సుధాకర్ రెడ్డి , వివిధ రకాల మట్టికి తగిన నిష్పత్తిలో ఇసుక, సిమెంట్, సున్నం, నీరు కలపడం ఎలా అన్న విషయాన్ని సవివరంగా వివరిస్తూ — ప్రత్యేకంగా జిల్లాలో లభించే మట్టులకు ఏ మోతాదులు సరిపోతాయో వివరించారు.వారు ప్రతి సందేహానికి సున్నితంగా, ఆచరణాత్మకంగా సమాధానాలు అందించారు. ఉద్యోగులు , ఉపాధ్యాయులు ఈ టెక్నిక్ ను అర్థం చేసుకుని, స్వయంగా మిశ్రమం తయారు చేసి బ్రిక్స్ తయారుచేయడం ద్వారా నైపుణ్యం సాధించారు. వారు కూడా ప్రాక్టికల్ గా బ్రిక్స్ తయారు చేసి వారి సందేహాలను ప్రాక్టికల్ గా తీర్చుకోవడం వలన జిల్లాలోని ప్రతి ప్రాంతంలో అవగాహన కల్పించడంలో ఎంతో ఉపయోగపడుతుంది అని పేర్కొన్నారు.ఈ సెషన్ లోనూ కలెక్టర్ ప్రతి మిషన్ వద్దకు వెళ్లి ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ ప్రోత్సహించారు.అనంతరం ఈ రెండు సెషన్లు పూర్తిగా విజయవంతంగా పూర్తి కావడంపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.జిల్లా అధికారులు, విద్యాశాఖ, డి ఆర్ డి ఏ, మెప్మా బృందాలు, మున్సి పాలిటీ సిబ్బంది, ఉద్యోగులు ,స్వయం సహాయక బృందాల ఐక్యత, సమన్వయం వలన ఈ వినూత్న కార్యక్రమం ప్రజలలో నూతన శక్తిని నింపిందని అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా వచ్చిన అవగాహనతో పాఠశాలల ప్రహరీ గోడలు, వంటగదులు, మూత్రశాలలు వంటి అవసరాలను తక్కువ ఖర్చుతో, పర్యావరణ హితంగా తీర్చవచ్చన కలెక్టర్ స్పష్టంచేశారు.

# బొగ్గు టిప్పర్లతో జనం భయం.. భయం...

(మొదటి పేజీ తరువాయి...)

భారీ వాహనాలను పట్టణంలోకి అనుమతించబడవని ఇల్లందుకు 4 వైపుల సూచనలతో కూడిన బోర్డులను ఏర్పాటు చేయడం జరిగింది. అంతేకాక సంబంధిత ప్రైవేట్ ట్రాన్స్ పోర్టు, బొగ్గు టిప్పర్ల యాజమానులకు తెలియజేశారని సమాచారం. కానీ పోలీస్ శాఖ సూచనలు మాకు వర్తించవనే ధీమాతో బొగ్గు టిప్పర్లు ఇష్టానుసారంగా పట్టణంలోని ప్రధాన రోడ్లపై సంచరించడం జరుగుతుంది. గతంలో బొగ్గు టిప్పర్లు డీజిల్ కోసం సుమారుగా ఉదయం 5 గంటల నుంచి బంక్ వద్దకు చేరుకొని ఇంధనం ఫీల్ చేసుకొని వెళ్ళేవి. కానీ ప్రస్తుతం బొగ్గు టిప్పర్లు సమయపాలన పాటించకుండా డీజిల్ కోసం పట్టణంలోకి వచ్చి వాహనాలను రివర్స్ చేసే సమయంలో ఎంతో మంది భయబ్రాంతులకు గురైన ఘటనలు లేకపోలేదు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఒకటి.. రెండు బొగ్గు టిప్పర్లు పట్టణంలోకి రావడం వల్ల పాఠశాలలు, కళాశాలలు, వ్యక్తిగత పనుల నిమిత్తం రోడ్లపైకి వచ్చే వారు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. కనీసం సింగరేణి సంస్థ, సదరు బొగ్గు రవాణా సంస్థ అయిన బొగ్గు టిప్పర్లు ఇల్లందు పట్టణంలోకి రాకుండా నియంత్రించలేకపోతున్నారనే విమర్శలు ఉన్నాయి. ఒకవేళ బొగ్గు టిప్పర్లు ఇంధనం కోసం బంకు వద్దకు వచ్చి రివర్స్ చేసే క్రమంలో ఏమైనా ప్రమాదాలు జరిగే అవకాశం లేకపోలేదు. ఇలా బొగ్గు టిప్పర్ల వ్యవహార శైలి ప్రజలు, విద్యార్థులకు కొంత శాపంగా మారిందని, ఇకనైనా ఇల్లందు పోలీస్ శాఖ సూచనల మేరకు ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు బొగ్గు టిప్పర్లను పట్టణంలోకి రాకుండా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. పోలీస్ శాఖ అధికారులు పట్టణం నాలుగు వైపులా ట్రాఫిక్ సిబ్బందిని నియమించి ఎలాంటి భారీ వాహనాలను పట్టణంలోకి అనువదించడం లేదని, ఏదైనా ట్రాన్స్పోర్ట్ లారీలు ట్రాఫిక్ పోలీసుల మాటలు పెడచెవిన పెట్టి వస్తే వారికి జరిమానా విధిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ విషయంపై సిహెచ్పి అధికారిని వివరణ కోరగా బొగ్గు డిప్పర్లు ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు పట్టణంలోకి ఇంధనం కోసం రావడం జరుగుతుంది. ఈ విషయంపై బొగ్గు టిప్పర్ల యాజమాన్యం, డ్రైవర్లకు మరోసారి తెలియజేస్తాను. మరల ఇలా జరగకుండా చూస్తాను.



## భారీ వాహనాలకు అనుమతి లేదు:

### బత్తుల సత్యనారాయణ, సీఐ, ఇల్లందు



ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు భారీ వాహనాలకు ఇల్లందు పట్టణంలోకి అనుమతి లేదు. గతంలో ఇల్లందుకు నాలుగు వైపులా సూచనల బోర్డులను ఏర్పాటు చేశాం. బొగ్గు టిప్పర్లు బైపాస్ రోడ్డులో వెళ్లి ఇన్ కమింగ్, ఔట్ గోయింగ్ కు తప్పనిసరిగా చెక్పోస్ట్ వద్ద స్టాంపు వేయించుకోవాలి. పట్టణంలో నాలుగు వైపులా ట్రాఫిక్ సిబ్బందిని నియమించి భారీ వాహనాలు రాకుండా చూస్తున్నాం. ఒకవేళ పట్టణంలోకి భారీ వాహనాలు వస్తే జరిమాణాలు సైతం విధించడం జరుగుతుంది. సింగరేణి బొగ్గు టిప్పర్ల విషయంలో అధికారులు చొరవ చూపి పట్టణంలోకి రాకుండా చూడాలి. భారీ వాహనాలు, బొగ్గు టిప్పర్ల వల్ల ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు సహకరించాలి.



## మీ చిన్న సహాయం ...


# ఆమెకు నూరేళ్ళ జీవితం

- సింధు పాసి కలల జీవితానికి కాటు వేసిన కాన్సర్
- మాయదారి కాన్సర్ తో బాధ పడుతున్న గృహిణి
- భార్యను తిరిగి కాపాడు కునేందుకు పోరాడుతున్న భర్త
- అపన్న హస్తం కోసం ఎదు రుచూపులు
- ఆ దాంపత్య జీవితపు కథ చూస్తే చలించక మానరు ..

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 22, (ప్రజాజ్యోతి):**



30 ఏళ్ల వయసు.. అందులో దశాబ్ద కాలం దాంపత్య జీవితం. అంతా సాపిగా నడుస్తున్న ఆమె కలల జీవితానికి క్యాన్సర్ కాటు వేసింది. అప్పటికే సంతానం లేదన్న ఆమె వ్యధ కు ఈ మాయదారి వ్యాధి మరింత శోకన్ని నింపింది. ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రమే.. భర్త ఆటో నడిపితే గాని పూట గడవని పరిస్తితి వారిది. అయిన సరే తన భార్య బాగు కోసం భర్త పడే ఆరాటం, తిరిగి ఆరోగ్యవంతురాలినై తన భర్త తో జీవితాన్ని గడపాలనే ఆమె పోరాటం ఇప్పుడు అందరిని ఆలోచింప చేస్తుంది . కొత్తగూడెంలోని బూడిది గడ్డ బస్తి ప్రాంతానికి చెందిన ఈ సింధు పాసి, బన్సీ లాల్ ల కథ హృదయాన్ని చలింప చేస్తోంది. కొత్తగూడెం పట్టణం లోని బూడిది గడ్డ బస్తి కి చెందిన సింధు పాసి, బన్సిలాల్ లది అన్యోన్యమైన దాంపత్య జీవితం. కటిక పేదరికం లో జీవిస్తున్న.. ముందు తరం జీవితం గురించి ఎన్నో కలలు. పెళ్లి అయ్యి దశాబ్ద కాలం దాటిన.. ఇప్పటికీ సంతానం లేరనే బాధ తప్ప. ఉన్నట్టుండి ఆ కలలను చిదిమేసేందుకు దాపరిచింది ఓ మాయదారి క్యాన్సర్. గత 4 నెలలుగా క్యాన్సర్ తో బాధపడుతూన్న ఆమెను తన భర్త సత్తువమేరా చికిత్స చేయిస్తున్నాడు. కానీ ఏలాంటి ప్రయోజనం లేకపోయింది. వారం రోజుల క్రితం డాక్టర్లు కీమోథెరపీ, ప్లాస్టిక్ సర్జరీ అత్యవసరమని తేల్చారు. చికిత్స కోసం తక్షణమే రూ.2 లక్షలు అవసరం. సాధారణ ఆటో డ్రైవర్ అయిన ఆమె భర్త ఎంతో ప్రేమగా, భయంతో ఆమె ప్రాణాలను రక్షించేందుకు ప్రతి ప్రయత్నం చేస్తున్నాడు. కానీ ఆర్థిక పరిస్థితి అడ్డంకిగా మారింది. ఈ కుటుంబం ఇప్పుడు మన మానవత్వాన్ని ఆశిస్తోంది. మీ చిన్న సహాయం, ఆమె జీవితానికి పెద్ద మార్పు కావచ్చు. ఒక్క రూపాయి కూడా ఆమె జీవితం కోసం బలంగా మారుతుందేమో. మరో ప్రాణం కోసం ఈ ఇరువురు కలిసి చేస్తున్న పోరాటానికి తోడుగా అపన్నహస్తాన్ని అందించే వారికోసమై ఎదురు చూస్తున్నారు. సహాయం చేయదలచిన వారు ఈ నెంబర్ 95059 39925 కు ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం ద్వారా చికిత్సకు సరిపడా సహాయం ఆ కుటుంబ సభ్యులు ప్రాదేయపడుతున్నారు.



# కాంతారావు కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న జనహిత ఫౌండేషన్ నిర్వహికురాలు శ్రీలక్ష్మి

- జనంలోకి జనహిత ఫౌండేషన్
- నిరుపేద కుటుంబానికి జనహిత ఫౌండేషన్ చేయూత
- ఆర్థిక సహాయాన్ని అందిస్తూ జనాదరణ పొందుతున్న జనహిత ఫౌండేషన్





**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 22, ప్రజా జ్యోతి:** ఎక్కడ నిరుపేద కుటుంబం ఆకలితో అలమటిస్తుందోపూట గడవని గుడిసె ఎక్కడ ఉందో జబ్బు వస్తే డబ్బు లేక ఎక్కడ వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నారు తెలుసుకొని అక్కడకు వెళ్లి నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించేందుకు జనంలోకి వెళ్లి జనాదరణ పొందుతున్న పాల్వంచ జనహిత ఫౌండేషన్ నిర్వాహకురాలు ని అభినందించక తప్పదు, పాల్వంచకు చెందిన జనహిత ఫౌండేషన్ నిర్వాహకురాలు బేరా శ్రీలక్ష్మి జనహిత ఫౌండేషన్ను ఏర్పాటు చేసి పూట గడవక, కూలి పనులు లేక, జబ్బు వస్తే డబ్బు లేక ఇబ్బందులకు గురవుతున్న నిరుపేదలను గుర్తించి వారి వద్దకు వెళ్లి జనహిత ఫౌండేషన్ ద్వారా వసూలు చేసిన నగదును నిరుపేదలకు అందిస్తూ తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నారు, ఆదివారం అశ్వరావుపేట మండలం మారుమూల ఏజెన్సీ గ్రామమైన నందిపాడు గ్రామంలో సౌలం కాంతారావు అనే వ్యక్తి గత కొంతకాలం నుండి గొంతు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు, కాంతారావు భార్య సమ్మక్క కూలి పనికి వెళ్తూ కుటుంబాన్నిపోషిస్తుంది, తన భర్త కాంతారావు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మంచాన పడటంతో కూలి పనికి వెళ్లక ఇల్లు గడవడం కష్టతరంగా ఉండడంతో ఈ విషయం తెలుసుకున్న జనహిత ఫౌండేషన్ నిర్వాహకురాలు బేరా శ్రీలక్ష్మి స్వయంగా తాను నందిపాడు గ్రామానికి వెళ్లి ఫౌండేషన్ ద్వారా వచ్చిన రూ పదివేల నగదును కాంతారావు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం గా అందజేశారు, ఈ సందర్భంగా శ్రీలక్ష్మీ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల వారికి ఆర్థిక సహాయం చేసేందుకు జనహిత ఫౌండేషన్ ముందుంటుందన్నారు, ప్రస్తుత రోజులలో ఎవరు ఏమైపోతే మాకెందుకులే అనుకునే ఈ రోజుల్లో జనహిత ఫౌండేషన్ ఏర్పాటు చేసి కొంతమంది సభ్యులను ఎంచుకొని వారి వద్ద నుండి నెలకు ఎంతో కొంత డబ్బును పోగు చేసి నిరుపేదలకు నగదు రూపంలో కానీ, వస్త్ర, నిత్యవసర సరుకుల ను అందిస్తున్న జనహిత ఫౌండేషన్ నిర్వాహకురాలని, సభ్యుల ను అభినందించక తప్పదు.

## భక్త జన సందోహం

- గుబ్బల మంగమ్మ తల్లి ఆలయానికి తరలివచ్చిన వేలాది మంది భక్తులు
- కిక్కిరిసిన రహదారులు



**అశ్వారావుపేట, జూన్ 22, ప్రజాజ్యోతి:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సరిహద్దులో దట్టమైన అటవీ ప్రాంతంలో స్వయంభుగా కొలువుతీరిన మహిమాన్వితమైన శ్రీ గుబ్బల మంగమ్మ తల్లి ఆలయానికి ఆదివారం 75 వేల మందికి పైగా భక్తులు తరలిరావడంతో ఆలయం కిటకిటలాడింది. ఉదయం నుంచి రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తుల వాహనాలతో మార్గమంతా కిక్కిరిసిపోయింది. అమ్మవారి ఆలయం నుంచి సుమారుగా 5 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవటంతో భారీగా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి. ఇదే క్రమంలో పలువురు ద్విచక్ర వాహనాదారులు, ఆటోవాలాలు, కార్ల యజమానులు సక్రమంగా పార్కింగ్ చేయకపోవడంతో రహదారిలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

## పాల్వంచలో ఎన్ఫోర్స్మెంట్ అధికారుల తనిఖీ

- నాటు సారాయి తయారీకి ఉపయోగించే 4025 కేజీల నల్ల బెల్లం, 20 కేజీల పటిక పట్టివేత



**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 22, ప్రజా జ్యోతి :** నాటు సారాయి తయారీకి ఉపయోగించే నల్ల బెల్లం, పటిక ను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న ముఠాను ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఆదివారం పట్టుకున్నారు, ఇందుకు సంబంధించిన వివరాలను ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై సిహెచ్ శ్రీహరి రావు తెలిపిన ప్రకారం ఈ విధంగా ఉన్నాయి, ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ డిసి జి జనార్దన్ రెడ్డి, ఏసి జి గణేష్, ఏ ఈ ఎస్ కె తిరుపతి అధికారుల ఆదేశాల మేరకు నాటు సారాయి తయారీకి ఉపయోగించే4025 కేజీల నల్ల బెల్లం, 20 కేజీల పటికను ఒక బొలెరో వాహనం ద్వారా ఇతర ప్రాంతానికి తరలిస్తున్నారు అన్న విషయం తెలుసుకున్న ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, పాల్వంచలోని స్థాని క దమ్మపేట సెంటర్లో వాహనాలు తనిఖీ నిర్వహిస్తున్న క్రమంలో నల్ల బెల్లం, పడికతో వెళుతున్న వాహనాన్ని నిలిపి తనిఖీ చేశారు, వాహనంలో ఉన్న నల్ల బెల్లం , పట్టిక తో పాటు 10 లీటర్ల నాటు సారాయి ఉండడాన్ని గుర్తించిన ఎన్ఫోర్స్మెంట్ అధికారులు వాహనాన్ని స్థానిక పాల్వంచ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్కు తరలించినట్లు తెలిపారు, నల్ల బెల్లం, పటిక, 10 లీటర్ల నాటు సారా యి తో పాటు బొలెరో వాహనాన్ని, ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకు న్నట్టు తెలిపారు, తనిఖీలు ఎన్ఫోర్స్మెంట్ హెడ్ కానిస్టేబుల్ కరీం, కానిస్టేబుల్స్ వెంకట్, హరీష్, వీరబాబులు ఉన్నారు, మత్తు పదార్థాలు రవాణా చేస్తు న్న, వినియోగం గురించి ఏదైనా సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 18004252623 నెంబర్కు డయల్ చేయాలని ఎన్ఫోర్స్మెంట్ అధికారులు కోరారు.

## బిటెక్ కోర్సులో ప్రవేశం కొరకు దరఖాస్తులు



**ఇల్లందు, జూన్ 22, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా అధికారులు, ఉద్యోగుల పిల్లలకు మంథని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కెయు కొత్తగూడెంలలో బిటెక్ కోర్సు చేయుట కొరకు దరఖాస్తులు కోరడం జరుగుతుందని ఏరియా జియం వీసం కృష్ణయ్య అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో జియం మాట్లాడుతూ జెఎన్టియు యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ మంథనిలో అధికారుల పిల్లలు 18, ఉద్యోగుల పిల్లలు 18 సీట్లు, కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కెయు కొత్తగూడెంలో అధికారులు, ఉద్యోగుల పిల్లలకు 10 సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు. జెఎన్టియు యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ మంథనిలో మైనింగ్ ఇంజనీరింగ్ – 3/3, సివిల్ ఇంజనీరింగ్ లో 3/3, మెకానికల్ ఇంజనీరింగ్ – 3/3 ఎలక్ట్రికల్, ఎలెక్ట్రానిక్ ఇంజనీరింగ్ –3/3, కంప్యూటర్ సైన్స్ – 3/3, కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ –3/3, కెయు యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కొత్తగూడెంలో మైనింగ్ ఇంజనీరింగ్ – 2, కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ –2, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఐటి –2, ఎలక్ట్రికల్ అండ్ ఎలెక్ట్రానిక్ ఇంజనీరింగ్ – 2, ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ – 2 సీట్లు ఉన్నాయన్నారు. తెలంగాణా రాష్ట్రం నిర్వహించిన 2025–26 ఎంసెట్ లో ఉత్తీర్ణులై ఉండాలని, దరఖాస్తులో హాల్ టికెట్ నెంబర్, ర్యాంక్ స్పష్టంగా నమోదు చేయాలన్నారు.దరఖాస్తులో 2025 ఎంసెట్ మెరిట్ జిరాక్స్ కాపీ సమర్పించాలని, దరఖాస్తులో కుల ధ్రువీకరణ పత్రం, స్థానికం, నాన్–లోకల్ సమర్పించాలని, కౌన్సిలింగ్ సమయంలో ఉద్యోగి ఐడి కార్డును సమర్పించాలని, కౌన్సిలింగ్ లో ఎంపికైన అభ్యర్థులు ప్రవేశ రుసుం చెల్లించాలని సూచించారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను జూన్ నెల 30వ తేదీ లోపు గని, డిపార్టుమెంట్ అధికారికి అందజేయాలన్నారు.

## కె.ఓ.సీ లో పర్యటించిన డైరెక్టర్ (పి. పి) కే.వెంకటేశ్వర్లు



**టేకులపల్లి,జూన్ 22, ప్రజాజ్యోతి :** ఇల్లందు ఏరియా లోని కె.ఓ.సీ లో సింగరేణి డైరెక్టర్ (పి. పి) కే.వెంకటేశ్వర్లు ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా వారు పని స్థలాలను సందర్శించి అక్కడ జరుగుచున్న పనులను పరిశీలించారు. రోజు వారి బొగ్గు ఉత్పత్తి రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను జి.యం వి.కృష్ణయ్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో ఎదురైయ్యే సమస్యలను గురించి అధికారులకు తగు సూచనలు చేశారు. అనునిత్యం బొగ్గు ఉత్పత్తి,రవాణా రోజు వారి లక్ష్యాలను అధిక నుంచే విధంగా విధులు నిర్వహించాలని తెలిపారు. బొగ్గు రవాణాకు ఎటువంటి ఆటంకములు కలుగకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలని తెలిపారు. అలాగే బొగ్గు నాణ్యత సామర్థ్యం పెంచే జి.13 బొగ్గు ఉత్పతి ఐయే లాగా చూడాలని అలాగే ఉపరితల గనుల్లో ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలు, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి తీయాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కె ఓ సి, పి.ఓ గోవింద రావు, మేనేజర్ శ్రీనివాస్, క్వాలిటీ మేనేజర్ రాందాస్, ఏరియా సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి ,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కల్తి కిషోర్ కు రూ. 10వేల ఆర్థిక సాయం

**ఇల్లందు, జూన్ 22, ప్రజాజ్యోతి:** మండలంలోని మామిడిగూడెం నిరుపేద కుటుంబానికి చెందిన కల్తి కిషోర్ (25) కు ఆదివారం ఆదివాసీ హెల్ప్ లైన్ ద్వారా రూ. 10వేల ఆర్థికంగా సాయం అందజేశారు. కిషోర్ రోజూ వారి హమాలీ కూలీ పని చేస్తూ జీవనం సాగిస్తుండడంతో గత కొంత కాలంగా మూత్రశయ సమస్యతో బాధపడుతున్నగా వైద్యం నిమిత్తం ఖమ్మం ప్రైవేటు ఆసుపత్రిల్లో చికిత్స పొందుతున్నాడు. మెరుగైన వైద్యం కోసం హైద్రాబాద్ లో వెల్నెస్ ప్రైవేటు ఆసుపత్రిలో ఆపరేషన్ చేయడం జరిగింది. తన ఆపరేషన్ ఆరోగ్యశ్రీ పథకం వర్తించక పోవటంతో విషయం తెలిసిన ఆదివాసీ ఉపాధ్యాయులు, ఉద్యోగుల సహకారంతో రూ. 10వేలు సేకరించి కల్తీ కిషోర్ నెలవారీ మందులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ హెల్ప్ లైన్ వ్యవస్థాపకులు కబ్బాకుల రవి, హెల్ప్ లైన్ ప్రధాన కార్యదర్శి కుంజ కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ చాపల రమేష్, జాయింట్ సెక్రటరీ కోడెం కృష్ణ, సభ్యులు ఆరెం రవికుమార్, పాయం రవికుమార్, పూనెం



రవి తదితరులు పాల్గొన్నారు.

## బాధితుని కుటుంబానికి ఏపీ సీఎం ఆర్థికసాయం



**బూర్గంపహాడ్,జూన్22(ప్రజా జ్యోతి ) :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల కేంద్రానికి మేకా నరసయ్య 2022 సంవత్సరంలో గోదావరి వరదల వలన పడవ ప్రమాదంలో మృతి చెందాడు. నరసయ్య కుటుంబానికి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు 50 వేలు రూపాయలు ఆర్థికసాయం ఇస్తానని అప్పుడు హామీ ఇచ్చారు.ఇచ్చిన మాట ప్రకారం టిడిపి పార్టీ తరపున ఆదివారం ఆ కుటుంబానికి ఆర్థికసాయాన్ని అందజేశారు.సీఎం చంద్రబాబు నాయుడు,పార్టీ నేతలకు రుణపడి ఉంటామని బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గ మాజీ ఇన్చార్జి తాత మాధవి లత మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



**భద్రాచలం, జూన్ 22(ప్రజాజ్యోతి ) :**భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి(సీఎంఆర్ఎఫ్) చెక్కును ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు బాధితులకు ఆదివారం అందజేశారు. భద్రాచలం శిల్పినగర్ కు చెందిన ఎస్.రహీమకు రూ.18వేల చెక్కును అందజేసి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. నిరుపేదలు సీఎంఆర్ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అరికెల తిరుపతి రావు ,భీమవరపు వెంకటరెడ్డి ,నర్రా రాము ,మామిడి పుల్లారావు ,ప్రోగ్రామ్ ఇన్చార్జ్ నవాబ్ పాల్గొన్నారు.

## నేడు ఐటీడీఏలో గిరిజన దర్బార్



**భద్రాచలం, జూన్ 22(ప్రజాజ్యోతి ):** భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం గిరిజన దర్బార్ నిర్వహిస్తున్నట్లు భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఆదివారం తెలిపారు. ఈ గిరిజన దర్బార్ ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో జరుగుతుందని, అన్నిశాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని తెలిపారు. గిరిజనులు వారి సమస్యలకు సంబంధించి అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందించాలని తెలిపారు.

## కన్నులపండువగా రామయ్యకు నిత్యకల్యాణం



**భద్రాచలం కల్చరల్ , జూన్ 22(ప్రజాజ్యోతి )** :భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఆదివారం అంతరాలయంలో మూలవరులకు 108 స్వర్ణ పుష్పాలతో అర్చన అర్చకులు జరిపారు. అంతరాలయంలోని ధృవమూర్తులకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ అభిషేకంలో పాల్గొన్న భక్తులు మురిసిపోయారు. అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం, నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను ప్రాకార మండపానికి తీసుకువచ్చి శాస్త్రోక్తంగా నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

# ఇల్లందు పట్టణ అభివృద్దే ముఖ్యం



**ఇల్లందు, జూన్ 22, ప్రజాజ్యోతి:** సుమారుగా 120 ఏళ్లకు పైగా చరిత్ర ఉన్న ఇల్లందు పట్టణ అభివృద్దే తనకు ముఖ్యమని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక ఏక్త హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాలలో నియోజకవర్గానికి కేంద్రంగా ఉన్న ఇల్లందు పట్టణంలో మున్సిపాలిటీ పరిది చుట్టూ మూడు ప్రక్కల ఏజెన్సీ భూములు మరో ప్రక్క సింగరేణి భూములు ఉన్న తరుణంలో ఇల్లందు పట్టణ పరిధి పెంచాలన్నా, అభివృద్ధి జరగాలంటే ప్రైవేటు, ప్రభుత్వ స్థలాలు లేకుండా పోయాయన్నారు. సింగరేణి ఓపెన్ కాస్ట్ ల కోసం ప్రజల వద్ద నుండి తీసుకున్న స్థలాన్ని ఇల్లందు అభివృద్ధి చేసేందుకు మున్సిపాలిటీకి అ స్థలాన్ని కేటాయించాలని కోరారు. ఇల్లందు పట్టణంలో జరిగే అభివృద్ధి పథకాలకు ఉపయోగడంతో పాటు ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుటకు, ప్రజా అవసరాలకు ఉపయోగపడు ప్రభుత్వ భవనాలు, ప్రభుత్వ ఐటిఐ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ తదితర కళాశాలలను నిర్మిం నిర్మించుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలో ఏదైనా ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణకు, ప్రభుత్వ విద్యా సంస్థల ఏర్పాటుకు, పబ్లిక్ మీటింగ్ లకు, అన్ని రకాల క్రీడలు నిర్వహించుటకు పెద్ద క్రీడా మైదానంగా ఉపయోగపడే విధంగా ఇట్టి స్థలాన్ని ఇల్లందు మున్సిపాలిటీకి కేటాయించాలన్నారు. గతంలో సింగరేణి గనులు వెలికి తీసి పొడిచిన సుమారు 5 ఎకరాల స్థలాన్ని రంజాన్ బక్రీద్ పండగల రోజున నమాజులు చేసుకునేందుకు ముస్లిం కులస్తులకు కేటాయించడం జరిగిందన్నారు. ఇల్లందు పట్టణ అభివృద్ధికి ఓపెన్ కాస్ట్ స్థలాన్ని పూడ్చి ఇల్లందు మున్సిపాలిటీకి అప్పగించాలని కోరారు. బొగ్గు గనుల తవ్వకాల ప్రారంభంలో ఇల్లందులో ఏర్పాటు చేసుకున్న నివాస గృహాల క్రమబద్ధీకరణకు నోచుకోక ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. గతంలో ప్రస్తుత ఎమ్మెల్యే కోరం కనకయ్య ద్వారా తమ పాలకవర్గం కలిసి పట్టణ క్రమబద్ధీకరణ కోసం అప్పటి ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేయడం జరిగిందన్నారు. దాని ఫలితంగా సింగరేణి బొగ్గు గనుల ప్రాంతాల్లో నివాస గృహాల క్రమబద్ధీకరణ కోసం 2005లో జీవో నెంబర్ 373 ఉత్తర్వులను జారీ చేయడం జరిగిందని, ఇట్టి జీవోలో ఇల్లందు పట్టణంలోని నివాస గృహాల క్రమబద్ధీకరణ అంశాన్ని విస్మరించారని పేర్కొన్నారు. దానివల్ల ఇల్లను పట్టణంలో అనేకమంది క్రమబద్ధీకరణ జరగకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, 2017లో మరల ప్రస్తుత ఎమ్మెల్యే శ్రీ కోరం కనకయ్య ప్రోత్సాహంతో తమ పాలకవర్గం ప్రభుత్వానికి పూర్తిగా వివరించడంతో జీవో నెంబర్ 224 ద్వారా సుమారుగా 8 వేలకు పైగా నివాస గృహాలు, కమర్షియల్ గృహాలు రెగ్యులైజేషన్ కోసం అనుమతించడం జరిగిందన్నారు. అనంతరం కొందరు దరఖాస్తు చేసుకోగా అనేకమంది సమాచార రూపంతో దరఖాస్తులు చేసుకోలేకపోయారని, 2020లో ధరణి చెరువుల పూడిక తీర్థ పనులతో సర్వేయర్లపై పని భారం పెరగడంతో సర్వేలు నిలిచిపోయి నేటికీ పట్టాలు జారీ చేయలేదన్నారు. ఇల్లందు పట్టణ క్రమబద్ధీకరణ కోసం జీవో నెంబర్ 224 మరియు దానికి అనుసంధానంగా జారీ చేసిన జీవో నెంబర్ 373 ఉత్తర్వులను అమలు చేస్తూ ఇల్లందు పట్టణ ప్రజల నివాస గృహాలు, వ్యాపార గృహాలను క్రమబద్ధీకరించాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతాలకు కేంద్రమైన ఇల్లందు పట్టణంలో గతంలో ఫారెస్ట్ ట్రైనింగ్ స్కూల్ ఉండేదని, ఫారెస్ట్ శాఖకు సంబంధించిన ప్లే గ్రౌండ్, ఇల్లందు మున్సిపల్ కోర్టు దగ్గరలో ఉండేదన్నారు. ఈ గ్రౌండ్ లో అనేకమంది క్రీడాకారులు క్రికెట్, ఫుట్ బాల్, వాలీబాల్, ఇతర క్రీడలు ఆడి వారి ప్రతిభను మెరుగుపరుచుకునేందుకు ఈ గ్రౌండ్ ఎంతో ఉపయోగపడిందన్నారు. అనాదిగా గ్రౌండ్ పక్కనే నిర్వహిస్తున్న దసరా జమ్మి పూజ కార్యక్రమాలు నిర్వహించే జమ్మి గ్రౌండ్ ను సైతం సిఎస్ఐ చర్చి వారు ఆక్రమించుకొని చర్చి నిర్మాణం చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. అట్టి స్థలంలో జమ్మి పూజలు కచ్చితంగా నిర్వహించాలనుకుంటే మతవిద్వేషాలకు కారణమవుతాయని భావించి వివాదాల జోలికి పోకుండా ప్రక్కనే ఆనుకొని ఉన్న ఫారెస్ట్ గ్రౌండ్ నందు దసరా ఉత్సవాలు జమ్మి పూజా కార్యక్రమాలు నిర్వహించుకునే అవకాశం ఉందన్నారు. ఇల్లందులో ఉన్న కోర్టుతోపాటు అదనంగా అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్టిక్ కోర్టు రావడం వలన రెండిటిని కలిపి ఫారెస్ట్ గ్రౌండ్ నందు నూతన భవనాలు నిర్మించుకునేందుకు కేటాయించారన్నారు. కాలక్రమమైన అదనంగా వచ్చిన కోర్టు రద్దు కావడం జరిగిందని పేర్కొన్నారు. కోర్టు కోసం కేటాయించిన స్థలాన్ని ఏజెన్సీ ప్రాంత గిరిజన, గిరిజనేతరులకు ఉపయోగపడే విధంగా క్రీడా మైదానంగా తీర్చిదిద్దుతూ ఇల్లందు మున్సిపాలిటీకి అప్పగించాలని కోరారు. ఇల్లందు పట్టణం మరింత అభివృద్ధి చెందిందుకు ప్రస్తుత ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో ప్రభుత్వ సహకారం తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.. ఈ సమావేశంలో కోడి రాజేందర్, సీహెచ్ రమేష్, మేకల నగేష్, బాణాల శ్రీనివాస్, బండి సతీష్, మునాఫ్, కోటగిరి రాజేందర్, శివ, సదా, గోపి, విక్కీ, శేషు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కమిటీ నుండి నియామకపు పత్రాన్ని అందుకుంటున్న పి ఆర్ టి యు నూతన కార్యవర్గం

- **పి ఆర్ టి యు( టీఎస్) జిల్లా నూతన కార్యవర్గం ఎంపిక**
- **అధ్యక్ష, కార్యదర్శులుగా పి నరసయ్య , ప్రభాకర్**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :**పి ఆర్ టి యు టి ఎస్ నూతన కమిటీ అధ్యక్షులుగా పూనేం నరసయ్య , ప్రధాన కార్యదర్శిగా ప్రభాకర్ లను ఈనెల 19న నియమిస్తూ రాష్ట్ర పి ఆర్ టి యు టీఎస్ అధ్యక్షులు లక్ష్మణ్ ,ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి అధికారికంగా ప్రకటించారు, ఇందుకు సంబంధించిన వివరాలను నూతన అధ్యక్ష ,కార్యదర్శులు ఆదివారం పాల్వంచ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరి సమావేశంలో వారు కమిటీ వివరాలను వెల్లడించారు, ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పూనేం నరసయ్య మాట్లాడుతూ ఈనెల 14న పాల్వంచ పట్టణ టిటిడి కళ్యాణ మండపంలో జరిగిన పి ఆర్ టి యు సమావేశంలో ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి అడ్ హక్ పద్ధతిలో జిల్లా అధ్యక్షుడిగా తనను నియమించడం జరిగిందన్నారు ఈనెల 19న అడ్ హక్ పద్ధతిలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రభాకర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షునిగా భుక్య భాస్కర్, తేజావత్ రవీందర్, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలుగా కళావతి లను ఎన్నుకోవడం జరిగిందన్నారు ,పి ఆర్ టి యు టి ఎస్ కు మరో అనుబంధ సంస్థలు గాని సంఘాలు గాని లేవని ప్రకటించారు. గతంలో సస్పెండ్ కు గురి అయిన డి వెంకటేశ్వర్లు తనకు తాను జిల్లా అధ్యక్షునిగా ప్రకటించుకోవడం సరికాదన్నారు, సంఘాన్ని అడ్డుపెట్టుకొని జిల్లా కేంద్రముగాను పి ఆర్ టి యు టీఎస్ భవన నిర్మాణానికి కనిష్టం గా 5000 నుండి రెండు లక్షల రూపాయల వరకు వసూలు చేశారని, హౌసింగ్ సొసైటీ పేరుతో 1500 చొప్పున 750 మంది ఉపాధ్యాయుల తీసుకున్నట్లు ప్రాథమిక సమాచారం ఉందని , ఇలాంటి మోసాలకు పాల్పడిన వ్యక్తికి జిల్లా ప్రధాన కార్యదర్శి గా కొనసాగుతున్న రవి మద్దతు తెలపడం సరికాదంటూ రాష్ట్ర కమిటీ తనను కూడా సస్పెండ్ చేయడం జరిగిందన్నారు,ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ వారు చేసుకున్నటువంటి ప్రకటన పై రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు భాస్కర్ రావు,రవీందర్ ,జిల్లా మహిళా అధ్యక్షురాలు కళావతి ,రాష్ట్ర కార్యదర్శి చందు, మోహన్ ,జిల్లా ఉపాధ్యక్షులు రామారావు, మండల బాధ్యులు,రమేష్, శ్రీకాంత్, శ్రీ రాములు, రమేష్ బాబు, అరుణ,ఉమా, రాముడు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు వాసవి క్లబ్ సేవలు అద్భుతం

- చీఫ్ గెస్ట్ తోట శ్యామ్ ప్రసాద్, గెస్ట్ ఆఫ్ హానర్ పెండ్యాల రోజా లక్ష్మి
- ఒకేరోజు పది సేవా కార్యక్రమాలు చేసిన ఇల్లందు వాసవి క్లబ్.
- అధిక సంఖ్యలో పాల్గొన్న ఆర్యవైశ్యులు.
- వాసవి క్లబ్ మినిట్స్ బుక్, స్కాప్ బుక్ రికార్డు లు చూసి భేష్ అన్న అధికారులు.







**ఇల్లందు, జూన్ 22, ప్రజాజ్యోతి:** ఉదయాస్తమాన సేవలు (డాన్ టు డెస్క్) ప్రోగ్రాం లో భాగంగా ఇల్లెందు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పది సేవా కార్యక్రమాలకు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా వివిన్ గోల్డెన్ స్టార్ కెసిజిఎఫ్ తోట శ్యాం ప్రసాద్, గౌరవ అతిథిగా వివిన్ కెసిజిఎఫ్ పెండ్యాల రోజా లక్ష్మి, రీజినల్ చైర్ పర్సన్ సీమకుర్తి రాజ మనోహర్, వాసవి క్లబ్స్ ఇంట ర్నేషనల్ ఆదేశాల మేరకు ఇల్లందు వాసవి క్లబ్ ఆదివారం ఉదయాన్నే హరిహర క్షేత్రంలోని వాసవి మాత పూజతో మొదలై గోశాలలో గరుకు స్తంభం వేసి అభిషేకం చేయడం జరిగింది. గోదానం చేసి, ఆలయ ప్రాంగణంలో జవాను వంశీ రెడ్డి, రైతు కృష్ణకు సన్మానం చేయడం జరిగింది, పిల్లలకు నోట్ బుక్స్ పంపిణీ, ఆలయ కమిటీ చైర్మన్ గందే సదానందం కు సన్మానం చేయడం, ఆలయానికి స్టీల్ ప్లేట్ల వితరణ, డయాలసిస్ పేషెంట్ కు ఆర్థిక సహాయం, చెప్పులు కుట్టు వ్యక్తికి గొడుగు, కిట్టు, తహసీల్దార్ కార్యాలయం వద్ద గల గణపతి ఆలయంలో వెయ్యి లీటర్ల వాటర్ ట్యాంక్, మోటార్ వితరణగా అంద జేశారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కార్పోరేట్ అడ్మి నిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ వీవిన్. డైమండ్ స్టార్ తోట శ్యామ్ కుమార్ మాట్లాడుతూ ఇల్లందు వాసవి క్లబ్ సేవలు అద్భుతంగా ఉన్నాయని, మీ క్లబ్ కు ఇంటర్నేషనల్ లో ప్రత్యేక గుర్తింపు తప్పకుండా వస్తుందని పేర్కొన్నారు. క్లబ్ కు సంబంధించిన రికార్డులను పరిశీలించి అద్భుతంగా తయారు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీవిన్. కపుల్ కె.సి జిఎఫ్ పెండ్యాల రోజా లక్ష్మి, రీజియన్ చైర్ పర్సన్ వివిన్ కేసిజిఎఫ్ సీమకుర్తి రాజా మనోహర రావు, ఇల్లందు వాసవి క్లబ్ అధ్యక్షుడు బోనగిరి రవికిరణ్, ప్రధాన కార్యదర్శి కటకం సత్యేంద్ర కుమార్, కోశాధికారి తీర్థాల నాగరాజు, ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుగూరి నగేష్ కుమార్, ఇల్లెందు మండల అధ్యక్షుడు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, యువజ న అధ్యక్షుడు నరేంద్రుల అను, లీగల్ అడ్వైజర్ తాటిపల్లి సుబ్బారావు, వాసవి క్లబ్ ఐఈసి ఆఫీసర్ చిథిరాల లింగయ్య, ఐపిసి వ్యామసాని జనా ర్ధన్, వాసవి క్లబ్ ఆఫీసర్లు జొన్నల ఉపేంద్రనాథ్ గుప్తా, చంద్రుపట్ల రోశ య్య, సైఫా రాజశేఖర్, కటకం చిన్న సత్యనారాయణ, యువజన కార్యదర్శి ఓరుగంటి పవన్ (పండు), రాష్ట్ర నాయకులు పసుమర్తి వాసు, కటకం బాలకృష్ణ, గౌరిషెట్టి కృష్ణ, గౌరీషెట్టి నగేష్, బోనగిరి రమేష్, రామిడి శం కర్, చిక్క శ్రీను, పుల్లకండ సుబ్బా రావు, యం. నరసింహారావు, కటకం రేణుక దేవి, చిక్కా త్రివేణి, కటకం అలేఖ్య, బోనగిరి కల్పన, కటకం ప్రణవి తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న పదవ తరగతి పూర్వ విద్యార్థులు

- ఆ "పూర్వ" విద్యార్థులే ఆపద్బాంధవులయ్యారు



**టేకులపల్లి, జూన్ 22, ప్రజాజ్యోతి :** ఓ వ్యక్తి గాని... కుటుంబానికి గాని.. కష్టం వచ్చిందంటే వారికి ఓదార్పు ఎంతో అవసరం. ఆ ఓదార్పు తల్లిదండ్రులు, సో దరులు, బంధువులు, స్నేహితులు ఇలా పలువురి నుంచి లభించవచ్చు. ఆర్థిక లావాదేవీలతో అతలాకుతులమవుతున్న ఆ కుటుంబానికి స్నేహితుల ఓదా ర్పు ఎంతో సాంత్వన కలిగిస్తుంది. చిన్నతనం నుంచి తమతో కలిసి చదువు కొని, ఆటలాడిన ఓ మిత్రుడు ఇక లేడని తెలిసి బోరన విలపించారు. కర్మకాం డలకు, మిత్రుడు మంగీలాల్ కుటుంబ పరిస్థితుల రీత్యా, "పూర్వ" విద్యార్థులే ఆపద్బాంధవులు అయి 50000వేల రూపాయలు ఆర్థిక సాయం అందజే శారు. 2000 సంవత్సరం పదో తరగతి స్నేహితులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ పార్టీ గ్రామ శాఖల మహాసభలు




**టేకులపల్లి, జూన్ 22, ప్రజాజ్యోతి:** మండలంలోని సులానగర్, సింగరేణి కాలనీ, టేకులపల్లి గ్రామ శాఖల మహాసభలు టేకులపల్లి మండల సిపిఐ కార్య దర్శి రామ్ చందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లా డు తూ అధికారం ఉన్న లేకున్నా పేద ప్రజల పక్షాన సిపిఐ పోరాడుతుంది. దేశం లో అధికారంలో ఉన్నా లేకున్నా పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేసేది కమ్యూనిస్టు పార్టీ అని ఆ పార్టీలో కార్మికులు, కర్షకులు, పేద, బడుగు బలహీన వర్గాలు పనిచేస్తున్నాయని వారి హక్కుల కోసం నిరంతరం సిపిఐ పనిచేస్తుందని అన్నారు. 100 సంవత్సరాల సుదీర్ఘ పోరాటాల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని పేద ప్రజల కోసం అనేక ఉద్యమాలు పోరాటాలు కొనసాగిం చామని అన్నారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల కోసం యూనియన్ ఏఐటీయూసీ నాయకత్వంలో పోరాడి కార్మిక సంక్షేమ హక్కులు సాధించు కోగలిగామని వారు గుర్తు చేశారు. నూతన శాఖ మహాసభలో కమిటీని ఎన్నుకున్నారు. టేకులపల్లి గ్రామ శాఖ కార్యదర్శిగా అయిత శ్రీరాములు, సహాయ కార్యదర్శిగా తేజావత్ మధు, సతీష్‌లను ఎన్నుకున్నారు. సులానగర్ గ్రామ శాఖ నూతన కార్యదర్శిగా కీర్లపూడి సుందర్ పాల్, సహాయ కార్య దర్శిగా గోసు ఆనంద్ రావు, సింగరేణి కాలనీ శాఖ కార్యదర్శిగా తేజావత లక్ష్మణ్, సహాయ కార్యదర్శిగా జ్యోతిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శులు ఎజ్జు భాస్కర్, గూగులోత్ శ్రీను, భానోత్ వీరన్న, ఇస్లావత్ రవీందర్, సోనీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొత్తతండా (జి) లో బోనాలు వేడుకలు



**టేకులపల్లి, జూన్ 22, ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలంలోని కొత్త తండా జీ గ్రామ పంచాయతీలో ఆదివారం ఘనంగా ముత్యాలమ్మ బోనాలు పండగ వేడుకలు నిర్వ హించారు. ముత్యాలమ్మ తల్లికి ఊ రి ఆడబిడ్డలు, మహిళలు బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ మహిళలు బోనాలతో సాంప్రదాయ నృత్యాలతో వెళ్లి గ్రామ దేవతలకు బోనం చెల్లించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పార్టీ సానుభూతిపరుడు సూర్య నారాయణ మృతికి సిపిఎం నివాళి



**భద్రాచలం టౌన్, జూన్ 22(ప్రజాజ్యోతి) :** అనారోగ్యంతో మృతి చెందిన సిపిఎం సానుభూతిపరుడు సూర్యనారాయణ మృతదేహానికి సిపిఎం నాయకత్వం పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ సభ్యురాలు ఉస్తేలా జ్యోతి తండ్రిగారైన సూర్యనారాయణ గత కొంతకాలంగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఈరోజు మృతి చెందారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు, పి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, కనక శ్రీ పార్టీ శాఖ కార్యదర్శి సిహెచ్ ధనలక్ష్మి, జి నాగలక్ష్మి, సీతా తదితరులు మృదేహాన్ని కి పూలమాలవేసి నివాళులర్పించారు.

## నేడు, రేపు జరిగే సీపీఎం రాజకీయ శిక్షణా తరగతులు జయప్రదం చేయండి



**భద్రాచలం టౌన్, జూన్ 22(ప్రజాజ్యోతి):** భద్రాచలం సీపీఎం పట్టణస్థాయి రాజ కీయ శిక్షణా తరగతులు సోమ, మంగళవారాల్లో బండారు రామచంద్రావు భవన్ సీపీఎం కార్యాలయంలో జరుగు తా యని, ఈ శిక్షణా తర గతులను జయప్రదం చేయాలని సీపీఎం పట్ట ణ కార్యదర్శి గడ్డం స్వా మి ఆదివారం పిలు పునిచ్చారు. పార్టీ సభ్యు లు, సానుభూతిపరులు, ప్రజాసం ఘాల బాధ్యు లు తరగతులకు హాజరై జయప్రదం చేయాలన్నారు. దేశంలో, రాష్ట్రంలో రోజురోజుకు మారుతున్న రాజకీయ పరిస్థితులను అవగాహన చేసుకోవడానికి రాజకీయ శిక్షణా తరగతులు ఉపయోగపడతాయన్నారు. 23న ఉదయం పార్టీ విశిష్టత అఖిలభారత మహాసభల రాజకీయ తీర్మానం అంశంపై రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ పాఠ్యాంశాన్ని బోధిస్తారని, మధ్యాహ్నం నుంచి పార్టీ నిర్మాణం, పని పద్ధతులపై జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు బోధిస్తారన్నారు. 24న మతోన్మాదం, వివిధ తరగతులపై ప్రభావం అంశంపై రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బండారు రవికుమార్, సోషల్ మీడియా ప్రాధాన్యత, కర్తవ్యాలపై జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ తరగతులు ఉంటాయన్నారు.